ఏసీపీని కలిసిన ముజాహిద్ హుస్సేన్

ఏసీపీని సన్మానిస్తున్న ముజాహిద్ హుస్సేన్

హుజూరాబాద్ టౌన్, జనవరి 2: పేద ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి ఏసీపీ శ్రీనివాస్ జీ అని తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉపాధ్యాయుల, పెన్షనర్ల కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. పట్టణం లోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శీని వాస్ జీని హుస్సేన్ మర్యాద పూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏసీపీ శ్రీని వాస్ మరిన్ని పై పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. మంచి గుర్తింపు ఉన్న అధికారి హుజూరాబాద్‌లో పనిచేయడం సంతోషకరమైన విషయమన్నారు.

వైకుంఠధామానికి నిధులు కేటాయింపు

- మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు
- రుద్రభూమిలో భూమిపూజ

భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, జనవరి 2 : మున్సిపల్ పరిధి లోని రుద్రభూమి (వైకుంఠధామం)కి రూ. 50 లక్షల నిధులు కేటాయించామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా వైకుంటధామా న్ని గొప్పగా అభివృద్ధి చేయిస్తామని మున్సి పల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కమిష నర్ ఎండీ అయాజ్ తెలిపారు. ఆబాది జమ్మి కుంటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన గల రుద్రభూమికి ఇటీవల పాలకవర్గం రూ. 50 లక్షల నిధులు కేటాయించగా, గురువారం వైకుంటధామం అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. సుందరంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని నిధులు వెచ్చిస్తామని చెప్పారు. ఇక్కడ ఏఈ నరేశ్, కౌన్సిలర్లు శ్రీనివాస్, రాము, భాస్కర్, నాయకులు శివశంకర్, వెంకటేశ్, రుద్రభూమి కమిటీ సభ్యులు రాజే శ్వరయ్య, విశ్వనాథం అన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

వీణవంక, జనవరి 2: ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇస్తున్న ఉచిత శిక్షణను నిరు ద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఫౌండేషన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ గుణ సాగర్ పేర్కొన్నారు. ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, మధ్యప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికి పండ్ల నరహరి, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండే షన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు నిర్వహించే ఉచిత నైపుణ్య శిక్షణలో డ్రైవాల్, పాల్స్ సీలింగ్ టెక్నీషియన్, వెల్డింగ్, ప్రాబికే షన్ టెక్నీషియన్, ఆటోమొబైల్స్, టూవీలర్, ఫీల్డ్ టెక్నీషియన్, ఎయిర్ కండీషన్ అసి స్టెంట్, ఎలక్ట్రీషియన్ ఎక్స్‌కవేటర్ ఆపరేటర్, వంటి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలి పారు. రెండు నెలల శిక్షణ, నెల ఆన్‌లైన్ జాబ్, పరిశ్రమ భాగస్వామ్యంతో శిక్షణ, కోర్స్ సర్టిఫికెట్ అందిస్తామన్నారు.18 నుంచి 35 ఏళ్ల వయస్సు మధ్య ఉండి, 8వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హతలుండి ఆసక్తి గల వారు రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 5 నుంచి వాట్సాప్ నంబర్ల 9949446 802, 98859 81959, 91774131075ను సంప్రదించాలని కోరారు. శిక్షణ సమ యంలో ఉచిత వసతి, భోజనం ఉంటుందని తెలిపారు.

ప్రైవేట్ దవాఖానల తనిఖీ

జమ్మికుంట, జనవరి2: హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు జమ్మికుంట పట్టణం లోని ప్రైవేట్ దవాఖానలు రిషిక పిల్లల దవాఖాన, వనిత క్లినిక్‌ను ఆకస్మిక తనిఖీలు చేశారు. దవాఖానల్లో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోగులకు వసతులు కల్పించాలని, ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ధర్మారంలోని పల్లె దవాఖాన పరిశీ లించారు. ఆయన వెంట డాక్టర్ విజయ్‌కుమార్, హెచ్‌వో శ్యాంనాయక్, డీహెచ్‌వో ప్రతాప్, హెచ్‌ఈ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్లు అరుణ, దేవేందర్‌రెడ్డి, సిబ్బంది, తదితరులున్నారు.

6న ప్రభుత్వ దవాఖాన వద్ద షెటర్ల లక్కీ డ్రా

కార్పొరేషన్, జనవరి 2 : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన ప్రభుత్వ దవా ఖాన వెనుకవైపు నిర్మించిన షట్టర్ల లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఈ నెల 6న ఉదయం 11 గంటలకు కళాభారతిలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చాహత్ బజ్ పాయ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ షెటర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వీధి వ్యాపారులందరూ ఈ లక్కీ డ్రా కార్యక్రమానికి హాజరుకావాలని సూచించారు.

‘ఆరోగ్య మహిళ’ను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ పమేలా సత్పతి

నల్గొండ జిల్లా పరిషత్ పాఠశాలలో గణిత శాస్త్రాన్ని బోధిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

తిమ్మాపూర్ రూరల్, జనవరి 2 : ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని గ్రామైక్య సంఘాల సభ్యులు సద్వినియో గం చేసుకొని, ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మండలంలోని మ క్తపల్లి పంచాయతీ ఆవరణలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా క్యాంపును గురువా రం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపు నిర్వ హణ ఏర్పాట్లను పరిశీలించారు. మహిళలతో మాట్లాడు తూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మ హిళా కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి మహిళా ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూ చించారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయాలని, ఆ దిశగా గ్రామ సంఘాల స భ్యులు అవగాహన తీసుకురావాలన్నారు. ఈ క్యాంపు లో కలెక్టర్ రక్తపరీక్ష చేయించుకున్నారు. అనంతరం గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని నల్లగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎం పీడీవో విజయ్ కుమార్, ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం వెంకటరమణారావు, కో ఆర్డినేటర్ సనా పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చల్లా హరిశంకర్

యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యం

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్

విద్యానగర్, జనవరి 2 : యువతలో ఐక్య తను పెంపొందించేందుకు, వారి ప్రతి భను వెలికితీసేందుకు పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు జనవరి 10, 11, 12 తేదీల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ తెలి పారు. నగరంలోని మీ కోసం కార్యాల యంలో, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్, మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులతో కలిసి టోర్న మెంట్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా హరిశంకర్ మా ట్లాడుతూ క్రీడలు యువతకు ఒక అద్భు తమైన వేదిక, ఈ పోటీలు కేవలం క్రీడా పరమైన ప్రతిభను మాత్రమే కాకుండా యువతలో ఐక్యత, సహకారం, లక్ష్యసా ధన వంటి విలువలను కూడా పెంపొంది స్తాయి. మున్నూరు కాపు యువత ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ము న్నూరు కాపు జర్న లిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ వ్యవ స్థాపక అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ మా ట్లాడుతూ మున్నూరు కాపు యువతలో ఐక్యతను ప్రోత్సహించడం, వారి ప్రతి భను వెలికితీయడం, అలాగే క్రీడాభివృ ద్ధికి మద్దతు ఇవ్వడమే ఈ టోర్నమెంట్ ముఖ్య లక్ష్యం. విజేతలకు ప్రత్యేకంగా నగ దు బహుమతులు అందించనున్నట్లు తెలి పారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్ పటే ల్, ప్రధాన కార్యదర్శులు సూదుల వెంక టరమణ పటేల్, సహాయ కార్యదర్శి రాచ మల్ల సుగుణాకర్ పటేల్, సత్తినేని శ్రీని వాస్, బీ లింగమూర్తి, సునీల్,శ్రీనివాస్, అజయ్, మారుతి పటేల్, గుమ్మడి శ్రీని వాస్, మల్లేశం, జైల్లోజు శ్రీనివాస్ కుల సంఘ సభ్యులు యూత్ ఫోర్స్ కోర్ కమి టీ సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో మానేరు విద్యార్థులకు పతకాలు

కొత్తపల్లి, జనవరి 2 : కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో ఇటీవల నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్, కేడెట్ బాలబాలికల జూడో చాంపియన్‌షిప్ పోటీల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పతకాలు సాధించినట్లు పీఈటీ సిలివేరి మహేందర్ తెలిపారు. సబ్ జూనియర్ బాలికల 57 కేజీల లోపు కేటగిరిలో బింగి మన్విత, 60 కేజీలలోపు విభాగంలో నిషిత్‌రెడ్డి అద్వితీయ ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా కేడెట్ విభాగంలో 81 కేజీల లోపు కేటగిరిలో అమన్‌రెడ్డి రజత పతకం సాధించారన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ సరితారెడ్డి అభినందించారు.

ఎస్ఎస్‌పీ ఉద్యోగుల నిరసన ర్యాలీ

ర్యాలీ తీస్తున్న ఉద్యోగులు

కమాన్‌చౌరస్తా, జనవరి 2 : సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఎస్ఎస్‌పీ ఉద్యోగుల 24వ రోజు సమ్మెలో భాగంగా, నిరసన ర్యాలీ చేప ట్టారు. ఈ మేరకు గురువారం తెలంగాణ చౌక్ నుంచి దీక్షా స్థలం వరకు డప్పు చప్పులతో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

తెలంగాణచౌక్, జనవరి 2 : అధికారంలోకి వచ్చిన పదమూడు నెలలు కావ స్తున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో ప్రభుత్వ పాలన మీద ప్రజలు అసంతృప్తి ఉన్నారని, ఇచ్చిన హామీలపై ప్రభుత్వం ఒక ప్రణాళికను ప్రజలకు వివరించకుంటే ప్రభుత్వంపై ప్రజలు తిరగబడుతారని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హెచ్చరించారు. నగరంలోని పార్టీ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరు ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ వేశారని, కమిటీ సభ్యులు స్థానిక సంస్థలో కాంగ్రెస్‌కు ఓటు వేసేవారికే ఇండ్లు కే టాయిస్తామని పేద ప్రజలను భయభాంత్రులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, వ్యయసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సృజన్‌కుమార్, నగర కార్యదర్శి సురేందర్‌రెడ్డి, రాజు ఉన్నారు.

రేపు నీటి సరఫరాలో అంతరాయం

కార్పొరేషన్, జనవరి 2 : నగరంలోని ఫిల్టర్ బెడ్ వద్ద పైపులైన్లు మరమ్మత్తులు చేస్తున్నందున నగరంలో రాంపూర్, మార్కెట్ రోడ్, భగత్‌నగర్, హౌసింగ్ బోర్డ్ రిజర్వాయర్ పరిధిలో శనివారం నీటి సరఫరా జరగదని కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

బీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

తెలంగాణచౌక్, జనవరి 2 : బీసీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్‌సింగ్ పేర్కొన్నారు. నగరంలోని తారక హోటల్‌లో బీసీ కుల సంఘాల రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హరిప్రసాద్ మాట్లాడుతూ రా జ్యాంగ ప్రకారం.. బీసీలకు దక్కాల్సిన హక్కుల కోసం బీసీలు ఐక్యంగా ఉద్య మాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్‌సింగ్ మద్దతు ప్రకటిస్తూ గెలుపు కోసం కృషి చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మేకల చంద్రశేకర్‌యాదవ్, మెతుకు సత్యం, నర్సయ్యముదిరాజ్, భాస్కర్‌రావు, బీసీ సంఘాల నాయకుల పాల్గొన్నారు.

సర్వే సిబ్బందికి పారితోషకం విడుదల చేయాలి

కలెక్టరేట్, జనవరి 2 : గతేడాది నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొన్న సిబ్బందికి వెంట నే పారితోషకం విడుదల చేయాలని, జిల్లా ఉద్యోగుల సంఘం కార్యదర్శి టీ శ్రీరాములు డిమాండ్ చేశారు. సర్వే పూర్తయి నెలన్నర దాటుతున్నా ఇప్పటికీ సిబ్బందికి రెమ్యూనరేషన్ అంద కపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. జిల్లా ఉద్యోగుల సంఘం త్రైమా సిక సమావేశం గురువారం నగరంలోని జ్యోతినగర్‌లో నిర్వహించారు. ఈ సం దర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు., సర్వేకు ముందే ప్రభుత్వం నిధులు విడుదల చేసినా, సిబ్బందికి పంపిణీ చేసేందుకు అనుమతిం చకపోవడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఉద్యోగుల సంఘం ప్రతినిధులు రామ్‌కుమార్, రాజ్‌మహ్మద్, ఎస్ మహిపాల్, సందవేని మహేశ్, చట్ల మల్లేశం, పైడి రామారావు, రాచకట్ల వినోద్, కాత వెంకటేశ్వర్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.

ఆలయాల చైర్మన్‌గా అనిల్‌కుమార్ ప్రమాణం

హాజరైన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ

కమిటీ బాధ్యులతో స్వీకారం చేయిస్తున్న ఏసీ సుప్రియ

కమాన్‌చౌరస్తా, జనవరి 2 : భగత్‌నగర్ హరిహర క్షేత్రంలోని వేంకటేశ్వర, అయ్యప్ప, హను మాన్, శివాలయం ఆలయాల చైర్మన్‌గా యాంగటి అనిల్ కుమా ర్ గురువారం ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు గురువారం ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో అనిల్ కుమార్‌తో పాటు డైరెక్టర్లుగా గంగం సత్యనారాయణ, గూడల కృష్ణ, కోమటిరెడ్డి అనంత రెడ్డి, కబీర శ్రీనివాస్ ఉండగా ఎక్స్ అఫిష్యో మెంబర్ ఆలయ ప్రధాన అర్చకుడు మంగళంపల్లి రాజే శ్వర శర్మతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ క్రమంలో పలువురు కార్పొరే టర్లు, నాయకులు చైర్మన్‌తో పాటు, పాలక మండలి సభ్యులను సన్మానించారు.

పంటల పరిశీలన..

హుజూరాబాద్ రూరల్, జనవరి 2 : మండలంలోని పోతిరెడ్డిపేటలోని వరి పంటలను గురువారం జిల్లా వ్యవసాయ అధికారి జొన్నలవాడి భాగ్యలక్ష్మి పరి శీలించి, రైతులకు సలహాలు సూచనలు తెలిపారు. పంటల నమోదు పక్రియలో ఏఈవోలు క్షేత్ర సందర్శన చేసినప్పుడు రైతులు సాగు చేసిన పంటలను సర్వే నంబర్ల వారీగా వివరాలు తెలియజేయాలని చెప్పారు. దీని ఆధారంగానే కొను గోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు.. హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూంరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి పొద్దు టూరి సతీష్, రైతులు మూల చంద్రశేకర్ రెడ్డి, వంగల వెంకట్ రెడ్డి ఉన్నారు.

నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగుపర్చాలి

కార్పొరేషన్, జనవరి 2 : నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచి, ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించాలని కమిషనర్ చాహత్ బా జ్‌పాయ్ అన్నారు. గురువారం నగరంలో పారిశుధ్య పనులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్య పనులను ఇంకా మెరుగుపరిచి పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. తడి, పొడి చెత్త సెగ్రిగేషన్ విషయంలో ప్రజలను అవగాహన కల్పించాలన్నారు.

వార్డ్ ఆఫీసర్లకు డివిజన్ల కేటాయింపు

కార్పొరేషన్, జనవరి 2 : నగరపాలక సంస్థ నూతనంగా నియమకమైన వార్డ్ ఆఫీసర్లకు డివిజన్లను కేటాయిస్తూ కమిషనర్ చాహత్ బజ్ పాయ్ గురువారం సా యంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. 60 డివిజన్లో గాను 60 మంది వార్డు ఆఫీ సులో నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

వినోద్‌కుమార్‌ను కలిసిన నాయకులు

గంగాధర, జనవరి 2 : మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్‌కుమార్‌ను గంగాధర మండల బీఆర్ఎస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగు చ్ఛాలు అందజేసి, నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహి పాల్‌రావు, నాయకులు ఆకుల మధుసూ దన్, దూలం శంకర్‌గౌడ్, గడ్డం స్వామి, దూలం బాలగౌడ్ తదితరులు ఉన్నారు.

వన్నారం మాజీ సర్పంచ్ మృతి

మానకొండూర్ రూరల్, జనవరి 2 : మండలం వన్నారం గ్రామ మాజీ సర్పంచ్ పోలాడి రామారావు (78) గురువారం ఉదయం స్వ గ్రామంలో మృతి చెందాడు. పొలాడి రామారావు వన్నారం గ్రామ ఏక గ్రీవంగా ఎంపికైన సర్పంచ్‌గా 1980-1986 వరకు ప్రజలకు సేవలందించారు. బాధిత కుటుంబ సభ్యులు తాజా మాజీ సర్పంచ్ పోలాడి కవిత-వంశీధర్‌రావును బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మె ల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వారి వెంట రైతు ప్రజాసంఘాల నాయకుడు పోలాడి రామారావు, మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు బాకారపు శ్రీని వాస్, మద్దెల లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీలు తాళ్లపల్లి రాములు, నర్సింగారావు, నాయ కులు గంగుల రవి, బండా సంపత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూసేకరణ భూముల పరిశీలన

చిగురుమామిడి, జనవరి 2 : గౌరవెల్లి ప్రాజెక్ట్ భూ సేకరణలో భాగంగా మండలం లోని ఉల్లంపల్లి, కొండాపూర్, బొమ్మనపల్లి, చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల్లో రైతుల వ్యవసాయ భూముల నుంచి వెళ్లున్న కెనాల్ భూ నిర్వాసితుల భూములను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాశ్ గురు వారం పరిశీలించారు. భూములు కోల్పో తున్న ప్రదేశాల్లో ఉన్న చెట్లు, పంటలు, ఇతర వస్తువులను పరిశీలించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏమైన అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. వారి వెంట ఆర్ అండ్ ఆర్ ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ్ కుమార్ ఉన్నారు.

లారీని ఢీకొన్న పాలవ్యాన్ డ్రైవర్‌కు గాయాలు

శంకరపట్నం, జనవరి 2 : మండల కేం ద్రంలోని మహామూర్ వద్ద ఓ లారీని బొలే రో పాల వ్యాన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షు లు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం ఓ లారీ హుజూరాబాద్ వైపు నుంచి కరీంనగర్ వైపు వెళ్తూ ముందు వాహ నాలు ఉన్న క్రమంలో స్లోగా వెళ్తుండగా, వెనుక వైపు నుంచి వస్తున్న ఓ పాల వ్యాన్ వేగంగా వస్తూ ఢీకొంది. ఈ ప్రమాదంలో పాల వ్యాన్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహన సిబ్బంది వచ్చి గాయపడ్డ డ్రైవర్‌ను హుజూ రాబాద్ దవాఖానకు తరలించారు. కాగా, ప్రమాదంలో పాల వ్యాన్ ముందు భాగంగా పూర్తిగా దెబ్బతింది. ప్రమాద స్థలానికి పోలీ సులు వచ్చి వివరాలు సేకరించారు.

మత్తుకు దూరంగా ఉండాలి

గన్నేరువరం, జనవరి 2 : యువత మ త్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తాండ్ర నరేశ్ సూచించారు. మండలంలోని గుండ్లపల్లిలో గురువారం మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలు, సైబర్ నేరా లపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

చిగురుమామిడి, జనవరి 2 : మండలం లోని ఉల్లంపల్లికి చెందిన రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చట్ల తిరుపతిని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆత్మీయ స మ్మేళన కా ర్యక్రమం కరీంనగర్‌లో నిర్వహించగా, బీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకులు సర్దార్ రవీందర్ సింగ్ ఆధ్వర్యంలో చట్ల తిరుపతిని శాలు వాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అంద జేశారు. బీసీ కుల సంఘాల బలోపి తం కో సం చేస్తున్న కృషిని వారు కొనియాడారు. బీసీ కుల సంఘాల ఐక్యత కోసం మరింత పాటుపడాలని వారన్నారు. తిరుపతిని స న్మానించడంపై వివిధ కుల సంఘాల నాయ కులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈఎస్ఐ దవాఖాన నిర్మాణానికి స్థల పరిశీలన

తిమ్మాపూర్, జనవరి 1 : జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ దవా ఖాన నిర్మాణం చేపట్టనున్నది. దీని కోసం ఎల్ఎండీలోని ఎస్సారెస్పీ స్థలాన్ని అధికా రులు పరిశీలించారు. ఎల్ఎండీతో పాటూ జిల్లాలోని కొత్తపల్లి, చొప్పదండి, కరీంనగర్ పట్టణంలో సైతం స్థలాలను పరిశీలించినట్లు అధికారులు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న ఈ దవఖాన నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరిక మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని అందజేయనున్నది. త్వరలో స్థలాన్ని ఎంపిక చేసి, ప్రభుత్వానికి నివేదిక అందజే స్తామని అధికారులు తెలిపారు.

కవి ముదుగంటికి ఘనంగా సత్కారం

కరీంనగర్, జనవరి 2 : తెలుగు విశ్వ విద్యాలయ కీర్తి పురస్కార గ్రహీత ముదుగంటి సుధాకర్ రెడ్డిని హైదరాబాద్‌లోని వాల్మీకి జ యంతి సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సమావేశంలో తెలుగు విశ్వ విద్యాలయం మాజీ ఉపకులపతి ఇనాక్, వాల్మీకి సంస్థ అధ్యక్షుడు రాజ్ గోపాల్ తదితరులు ఉన్నారు.

ముదుగంటిని సన్మానిస్తున్న బాధ్యులు

రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

హుజూరాబాద్ టౌన్, జనవరి 2 : పెట్టుబడి సాయం కింద రైతన్నకు అందాల్సిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటికీ కాంగ్రెస్ ప్రభు త్వం రైతు భరోసా అందించకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఆరు గ్యారంటీ లను అమలు చేయాలన్నారు. జనవరి 25 నుంచి 28 వరకు జరగబోయే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్మరెడ్డి రాజిరెడ్డి, హుజూరాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, సైదాపూర్ మండల కార్యదర్శి గుండేటి వాసుదేవ్ పాల్గొన్నారు.

వాహనాలు జాగ్రత్తగా నడపాలి

తిమ్మాపూర్, డిసెంబర్ 25 : విద్యార్థులు వాహనాలు జాగ్రత్తగా నడపాలని డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి సూచించారు. మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇంజి నీరింగ్ కళాశాలలో ఈ నెల 1 నుంచి 31వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రతా మాసో త్సవాల్లో భాగంగా రాష్ డ్రైవింగ్, డ్రైవింగ్ మెళకువలపై రిట్టైర్డ్ ఆర్టీవో విజయ్‌పాల్‌రె డ్డితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద చిత్రాలను, వీడి యోలను చూపిస్తూ తప్పులను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాదరాజు, ఉమ్మడి జిల్లా ఎంవీఐలు రవికుమార్, ఏఎంవీఐలు హరితయాదవ్, నిఖిల్, ప్రదీప్‌సాగర్, రియాజ్, వంశీకృష్ణ, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీక్.. వృథాగా పోతున్న నీరు

గంగాధర, జనవరి 2 : మండలం లోని కోట్లనర్సింహులపల్లి గ్రామ పంచా యతీ పరిధిలో మిషన్ భగీరథ పైపులైన్ లీకై నీరు వృథాగా పోతోంది. పది రోజు లుగా నీరు వృథాగా పో